సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శనివారం, జూన్ 15, 2024

డిజిటల్



- కేటీఆర్ అఫిడవిట్లపై హైకోర్టులో కాంగ్రెస్ నేతల పిటిషన్లు
- ఎన్నికల అఫిడవిట్లలో కేటీఆర్ తప్పుడు సమాచారం ఇచ్చారని పేర్కొన్న నేతలు
- కేటీఆర్, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, సిరిసిల్ల ఆర్వోకు నోటీసులు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కేటీఆర్ ఎన్నికల అఫిడవిట్లపై హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి, లగిశెట్టి శ్రీనివాసులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికల అఫిడవిట్లలో కేటీఆర్ తప్పుడు సమాచారం ఇచ్చారని ఆ పిటిషన్లలో పేర్కొన్నారు. వీటిపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు విచారణ చేపట్టారు. కేటీఆర్, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, సిరిసిల్ల రిటర్నింగ్ ఆఫీసర్‌కు నోటీసులు జారీ చేశారు. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు.

- తెలంగాణ ప్రభ, (హైదరాబాద్)

# కేటీఆర్‌కు హైకోర్టు నోటీసులు

## మాజీమంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు

- మల్లారెడ్డితో పాటు అల్లుడు రాజశేఖరరెడ్డిపై కేసు నమోదు
- 32 గుంటల స్థలం కబ్జా చేశారని శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు
- తమ స్థలంలోని నిర్మాణాలను మల్లారెడ్డి కూల్చేశారని ఆరోపణలు

2లో..

తెలంగాణ ప్రభ, ఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తీహార్ జైలులో వున్న ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. శుక్రవారం కవితను మర్యాదపూర్వకంగా కలిసారు. అలాగే కవిత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆమెను కలిసిన అనంతరం కేటీఆర్ హైదరాబాద్‌కు తిరుగు పయనం అయ్యారు. కాగా, ఇటీవల కవితకు ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ రిమాండ్‌ను మరో రెండు వారాల పాటు పొడిగించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవిత సీబీఐ జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరో సారి పొడిగించిన విషయం తెలిసిందే. కాగా సీబీఐ దాఖలు చేసిన సప్లిమెంటరీ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ న్యాయస్థానం అంగీకరించింది. ఈ మేరకు సీబీఐ కేసులో ఈ నెల 21 వరకు కవిత జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. మరోవైపు.. కవిత చదువుకోవడానికి కొత్తగా తొమ్మిది పుస్తకాలు కావాలని కోర్టును కోరింది. ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తిని రౌస్ రెవిన్యూ కోర్టు అంగీకరించింది. తదుపరి విచారణను జూన్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అదే రోజు సీబీఐ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌజ్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది.



- తీహార్ జైలులో వున్న ఎమ్మెల్సీ కవితను కేటీఆర్ కలిశారు
- ఇవాళ మర్యాదపూర్వకంగా కవితను కలిసిన కేటీఆర్

# తీహార్ జైలులో ఉన్న కవితను కలిసిన కేటీఆర్



## మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కేసు నమోదయింది. భూకబ్జా కేసులో పేట్‌బషీరాబాద్ పోలీసులు మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు రాజశేఖరరెడ్డిపై ఏడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తనకు చెందిన 32 గుంటల స్థలాన్ని కబ్జా చేశారని శేరి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేశారు. తమ స్థలంలోని నిర్మాణాలను మల్లారెడ్డి కూల్చివేయించారని ఆరోపించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపిన పోలీసులు సుచిత్రలోని భూమిని కబ్జా చేసినట్లు నిర్ధారించారు.



## కోరుట్లలో మురళీకృష్ణ ఆలయ 14వ వార్షికోత్సవం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణంలోని సాయిరాం నది తీరాన కొలువైన మురళీకృష్ణ ఆలయ 14వ వార్షికోత్సవం ఘనంగా ముగించుకొని,ఆలయ కమిటీ సభ్యులు,అభిషేకాలతో,హారతులతో శ్రీకృష్ణుని ఘనంగా పూజించారు. తదనంతరం,ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని,ప్రసాదము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాంపుర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.




## శ్రీసాయిబాబా అయ్యప్ప దేవాలయ పనులు పరిశీలన

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని బోధన్ వెళ్లే ప్రధాన దారి పక్కన శ్రీసాయి బాబా, అయ్యప్ప దేవాలయ నిర్మాణ పనులను మహాపాదయాత్ర గురుస్వాములు కాళ్లకల్ నాగరాజు గురుస్వామి, నరసింహ గురుస్వామి, బిచ్కుంద విట్టల్ స్వామి పరిశీలించారు. వారు మాట్లాడుతూ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు.

### తెలంగాణలో పాఠ్యపుస్తకాల వివాదం..

# ఇద్దరు అధికారులపై వేటు

- పాఠ్య పుస్తకాల విభాగం డైరెక్టర్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ల తొలగింపు
- పాఠశాల విద్య అదనపు డైరెక్టర్‌కు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌గా బాధ్యతల అప్పగింత
- టీఆర్ఈఐఎస్ కార్యదర్శికి పాఠ్య పుస్తకాల విభాగం డైరెక్టర్‌గా బాధ్యతల అప్పగింత



**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** తెలుగు పాఠ్యపుస్తకాలలో ముందుమాటలో చోటు చేసుకున్న తప్పులపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఈ పుస్తకాలను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం... అధికారులపై చర్యలకు ఆదేశించింది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డిపై చర్యలకు ఆదేశించింది. పాఠ్యపుస్తకాల బాధ్యతల నుంచి వీరిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌గా... పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ రమేశ్‌ను, ప్రభుత్వ పాఠ్య పుస్తకాల విభాగం డైరెక్టర్‌గా... టీఆర్ఈఐఎస్ కార్యదర్శి రమణ కుమార్‌కు బాధ్యతలను అప్పగించారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న పాఠ్య పుస్తకాల్లో ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, అధికారుల పేర్లను ముద్రించారు. దీంతో 24 లక్షల పుస్తకాలను వెనక్కి తీసుకున్నారు. తొలుత ఆ పేజీలను చించేయాలని అధికారులు నిర్ణయించారు. కానీ దాని వెనుక వందేమాతరం, జాతీయగీతం, ప్రతిజ్ఞ ఉండటంతో... స్టిక్కర్ వేయాలని నిర్ణయానికి వచ్చారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కటుకం గణేశ్‌కు అవార్డు ప్రదానోత్సవం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతోపాటు ఎనలేని సేవలు చేసిన రక్తదాతలకు అవార్డు సర్టిఫికెట్ ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా కోరుట్లకు చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కటుకం గణేష్ ను ఘనంగా అభినందిస్తూ అవార్డు సర్టిఫికేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో రక్తదాతలతోపాటు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తూ ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రాణదాతలుగా నిలుస్తున్నారని, దానితోపాటు ఈ యొక్క దాతలు మరికొంతమంది యువతని రక్తదానంపై అవగాహన కల్పిస్తూ రక్తదానం చేసేలా ఎంతగానో కృషి చేస్తున్నారని, వారి సేవలు వెలకట్టలేమని వారు అభినందించారు. అలాగే రక్తదానం మహాదానం అంటూ అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మని ఇస్తాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా అవార్డు సర్టిఫికెట్లు పొందిన రక్తదాతలు జగిత్యాల జిల్లాలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించి రక్తదాతాలను ప్రోత్సహిస్తూ వారిని గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మాకు తగిన గౌరవం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా రక్తదాతలు అందరి తరపున ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆరోజు రాజకుమార్, కతురోజ్ శ్రీనివాస్, మంచాల కృష్ణ, కొమురవెల్లి వేణుగోపాల్, వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సమిరుద్దీన్, టీవీ సూర్యం, ఏవిఎల్ఎన్ చారి, డాక్టర్ ప్రవీణ్, రామకృష్ణ, నరేష్, డాక్టర్ త్రిశ్నా తదితరులు పాల్గొన్నారు.





## కోటగిరి పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా కార్యక్రమం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు. శ్రీలత ,అర్చన పిల్లల వైద్యురాలు డాక్టర్ సుప్రియ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 25 మంది పిల్లలకు,32 మంది మహిళలు, పురుషులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది.హెగ్డోలి గ్రామంలో కాలం చెల్లిన మందులు పంపిణి చేసిన రోగి శ్రీహిత ఇంటిని సందర్శించడం జరిగిందన్నారు. ఆమెతో మాట్లాడి ఆమె ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆమె క్షేమంగా ఉందని మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్ జ్యోతి, సిస్టర్స్ సుభాషిణి, విజయ, ఆశ కార్యకర్త మమత తదితరులు పాల్గొన్నారు.





# రవితేజ 75వ సినిమా ప్రారంభం రిలీజ్ చేసేది అప్పుడే!

రవితేజ - శ్రీలీల కాంబినేషన్ లో వచ్చిన 'ధమాకా' ఒక రేంజ్ లో వసూళ్ల సందడి చేసింది. రవితేజ అభిమానులను హుషారెత్తించింది. మళ్లీ రవితేజ నుంచి అలాంటి సినిమా వస్తే బాగుంటుంది .. మళ్లీ రవితేజ - శ్రీలీల కలిసి కనిపిస్తే కనువిందుగా ఉంటుందని అంతా అనుకున్నారు. అలా అనుకున్నవారి ముచ్చట దాదాపు తీరిపోయినట్టే అనుకోవాలి. ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఒక సినిమా సెట్స్ పైకి వెళ్లింది. ఈ రోజునే ఈ సినిమా పూజా కార్యక్రమాలను జరుపుకుంది. రెగ్యులర్ షూటింగును కూడా మొదలెట్టేసింది. కెరియర్ పరంగా రవితేజకి ఇది 75వ సినిమా.  సితార నాగవంశీ - సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో దర్శకుడిగా భాను భోగవరపు పరిచయమవుతున్నాడు. మాస్ యాక్షన్ జోనర్లో ఈ సినిమా రూపొందనుంది. కంటెంట్ కి ఇచ్చిన కామెడీ టచ్ కూడా గట్టిగానే ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం ఇతర తారాగణం ఎంపిక ప్రక్రియ కూడా నడుస్తుందని చెబుతున్నారు. భీమ్స్ సంగీతాన్ని సమకూర్చుతున్న ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

